తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
29 జూన్ 2024
పేజీలు : 08

## ఎస్ ఎల్ బి సి, ఏ ఎమ్ ఆర్ పి టన్నెల్ ఔట్లెట్

# పనులను వెంటనే పూర్తి చేయాలి

**ప్రపంచంలోనే ఇది అతిపెద్ద ఐదవ పొడవైన టన్నెల్**

**టన్నెల్ మొత్తం పొడవు 43.93 కిలోమీటర్లు,**

**4,000 క్యూసెక్కుల నీటిని తీసుకువెళ్లే సామర్థ్యం**

**గరిష్టంగా 5570క్యూసెక్కుల నీటి సామర్థ్యం**

**1925 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో**

**టన్నెల్ నిర్మాణం చేపట్టగా,సవరించిన అంచనాల ప్రకారం**

**ప్రాజక్ట్ 4658.59 కోట్ల రూపాయలకు పెరిగింది..**

**సి.నారాయణరెడ్డినల్గొండ జిల్లా కలెక్టర్**





దేవరకొండ జనం సాక్షిజూన్ 28
ఎస్ ఎల్ బి సి,ఏ ఎమ్ ఆర్ పి ఒకటవ టన్నెల్ ఔట్లెట్ పనులను వెంటనే పూర్తిచేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం అయన జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ తో కలిసి సందర్శించారు.ముందుగా జిల్లా కలెక్టర్ టన్నెల్ ప్రాజెక్టు కార్యాలయంలో ప్రాజెక్టు ఇంజనీర్లు,ప్రాజక్ట్ నిర్మాణం చేపట్టిన జయప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులతో టన్నెల్ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు.ఏజెన్సీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ జిల్లా కలెక్టర్ కు ఎస్ఎల్బీసీ,ఏఎంఆర్పి టన్నెల్ వన్ ఔట్లెట్ పథకంపై వివరిస్తూ ప్రపంచంలోనే ఇది అతిపెద్ద ఐదవ పొడవైన టన్నెల్ అని, 10 మీటర్ల దయాతో చేపట్టిన ఈ టన్నెల్ మొత్తం పొడవు 43.93 కిలోమీటర్లు ఉందని తెలిపారు. ఈ టన్నెల్ ద్వారా 4,000 క్యూసెక్కుల నీటిని తీసుకువెళ్లే సామర్థ్యంతో డిజైన్ చేయడం జరిగిందని, గరిష్టంగా 5570క్యూసెక్కుల నీటి సామర్థ్యం ఈ టన్నెల్ కు ఉంటుందని, శ్రీశైలం ప్రాజెక్టు ఎడమకాలువ ద్వారా 1925 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో టన్నెల్ నిర్మాణం చేపట్టగా,సవరించిన అంచనాల ప్రకారం ప్రాజక్ట్ 4658.59 కోట్ల రూపాయలకు పెరిగిందని తెలిపారు. టన్నెల్ నిర్మాణ పనులు ఆలస్యం కావడానికి కారణాలను ఆయన జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ రాష్ట్ర విభజన, కరోనా తదితర కారణాలవల్ల టన్నెల్ నిర్మాణ పనులు ఆలస్యం అయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన టన్నెల్ సామర్థ్యం, టన్నెల్ డయా తదితర సాంకేతిక అంశాలను జిల్లా కలెక్టర్ ,ఎస్ పి కి వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో ఉన్న మన్నెవారి పల్లి ఎస్ఎల్బీసీ టన్నెల్ ఒకటవ ఔట్ లెట్ ను సందర్శించారు. ఇది చాలా ముఖ్యమైన ప్రాజెక్టు అని, అందువలన త్వరితగతన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులతో పాటు, జయప్రకాష్ అసోసియేట్స్ ప్రతినిధులతో కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీలు డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్( నక్కలగండి ప్రాజెక్టు)ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, టన్నెల్ ఏజిక్యూటివ్ ఇంజనీర్ జి జె వి సత్యనారాయణ, డి ఈ చక్రపాణి, లలిత, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మహేందర్, రవిరాజ్ తో పాటు ,జయప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ ప్రాజెక్టు ఏజెన్సీ ఏజీఎంలు దీపక్ జైన్, వీరేందర్ సింగ్, చందంపేట తహసిల్దార్ శ్రీనివాస్, చందంపేట ఎంపీపీ పార్వతి తదితరులు ఉన్నారు.

## మట్టి టిప్పర్లతో

# గుంతల మాయంగా మారిన రోడ్లు..

**గుంతల రోడ్లతో ప్రయాణికులకు ఇబ్బందులు**

**నల్ల మట్టి అక్రమ రవాణా**

**అడ్డు అదుపు లేకుండా భారీగా నల్లమట్టి వ్యాపారం**

**దేవరకొండ నుండి చింతపల్లి మండలనికి మట్టి తరలింపు..**

**రోజుకు 10 నుండి 50 టిప్పర్లు**

**గ్రామాలకు వెళ్ళే ప్రజలకు నరకయాతన**

**ఓవర్ లోడ్ తో మట్టి టిప్పర్లు- పట్టించుకోని అధికారులు..**



**చింతపల్లి జూన్ 28(జనంసాక్షి)**
చింతపల్లి మండలంకు దేవరకొండ నుండి ఇటుక బట్టీలకు రాత్రి పగలు అని తేడా లేకుండా మట్టి టిప్పర్లతో తిర్మలాపూర%శీ%, గ్రామానికి కొడుతున్నారు.అదే విధంగా ఆ దారి నుండి వెళ్ళే గ్రామాలు నెల్వలపల్లి , ఉప్పరపల్లి, దారి గుండ తిరుగుతున్న

మిగతా 3లో..

## దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన మహానుభావుడు పి వి నరసింహారావు



నల్గొండ, జూన్ 28 (జనంసాక్షి):
భారత మాజీ ప్రధాన మంత్రి , భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా తెలంగాణ శాసన సభ ప్రాంగణంలో పీవీ నరసింహారావు చిత్రపటానికి తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , ఎమ్మెల్సీ మధుసూధనా చారి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ గడ్డమీద పుట్టి దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన మహానుభావుడు పీవీ నరసింహారావు ని తెలిపారు. అనేక భాషల్లో అనర్గళంగా మాట్లాడే బహుభాషా కోవిదుడు అని కొనియాడారు. ప్రధానమంత్రి స్థాయికి ఎదిగిన ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లేజిస్లేచర్ సెక్రెటరీ నరసింహా చార్యులు , అసెంబ్లీ , శాసన మండలి ఉద్యోగులు తదితరులు పాల్గున్నారు.

## డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ జనం సాక్షి జూన్ 28
డిండి (గుండ్లపల్లి)మండల పరిధిలో ఉన్న డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుండి ఆయకట్ట ప్రాంతానికి అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ, ప్రాజెక్టు అధికారి ఈఈ శ్రీధర్ రావుతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నీటిని విడుదల చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీపై ఇప్పటికే కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశమని అన్నారు.మాట ఇస్తే మడమ తిప్పని నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ,మల్లికార్జునఖర్గే,రేవంత్ రెడ్డి అని గుర్తు చేశారు.ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని,గత ప్రభుత్వం 11డిసెంబర్ 2018 వరకు కటాఫ్ తేదీతో రుణమాఫీ చేస్తుందని అన్నారు.12డిసెంబర్ 2018 నుంచి 9డిసెంబర్ 2023 మధ్యకాలంలో రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ చేయాలని నిర్ణయించారని అన్నారు.రుణమాఫీకి దాదాపు రూ.31వేల కోట్లు అవసరమవుతోందని, అయినప్పటికీ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం రుణమాఫీ చేయాలని నిర్ణయించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కూరగాయలు, మొక్కల పంపిణీ చేసిన గరిడేపల్లి సత్యనారాయణ

ఖమ్మం టౌన్,జూన్28(జనంసాక్షి)
న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఖానాపురం హవేలీలో వంకాయ నారు /మొక్కలు టమాటా మొక్కలు ు ఎర్ర బంతి పచ్చబంతి పూల మొక్కలు పంపిణీ చేయడం జరిగింది..ఈ సందర్భంగా న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గరిడేపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వర్షాకాలంలో మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు.. పండ్ల మొక్కలు పూల మొక్కలు తోని పాటు కూరగాయల మొక్కలు కూడానాచడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు.. కూరగాయలు ఆర్గానిక్ పంటలు పండించవచ్చని ఆయన పేర్కొన్నారు.. ఇంటిలో కుండీలలో పెరట్లో



కూరగాయల మొక్కల నాటి వర్మీ కంపోస్ట్ ఎరువుల ద్వారా ఆరోగ్యానికి మేలు చేసే పండ్లు కూరగాయలను పండించవచ్చని ఆయన తెలిపారు.. ఇంకా మొక్కలు నాటడం వల్ల ప్రకృతి సమతుల్యత బాగుంటుందన్నారు..సకాలంలో వర్షాలు వస్తాయని పంటలు బాగా పండుతాయి అని ఆయన అన్నారు.. వందకి 33 ఎకరాలు ఫారెస్ట్ ఉండాలని ఆయన పేర్కొన్నారు.. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు పెళ్లిరోజు, మహనీయుల జయంతులు వర్ధంతి లు సినీ నటులు పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఏడో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కోప్పర లక్ష్మీనారాయణ, చారి, నెలూట్ల మహేష్, అనిరుద్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# బేటి బచావో బేటి పడావ్ లో భాగంగా పిసిపిఎన్ డి టి యాక్ట్ పై అవగాహన




ఖమ్మం, జూన్ 28 (జనం సాక్షి)
ఖమ్మం దివ్య డయాగ్నోస్టిక్ సెంటర్ లో జిల్లా సంక్షేమ అధికారి కే రామ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం దివ్య డయాగ్నోస్టిక్ నందు మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యం లో బేటి బచావో బేటి పడావ్ లో భాగంగా పిసిపిఎన్ డి టి యాక్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎచ్ఈ డబ్ల్యూ సిబ్బంది మాట్లాడుతూ పిసిపిఎన్ డి టి యాక్ట్ గురించి గర్భంలోని శిశు నిర్ధారణ చేసే సాంకేతిక పరిజ్ఞానం పరీక్షలు గర్భంలోనే బిడ్డ మానసిక శారీరక లోపాలను కనుగొని సరి చేయడానికి ఉపయోగపడతాయి పరీక్షలో లింగ నిర్ధారణ కాకా అనారోగ్య వివరాలు తెలుసుకోవడానికి ఉపయోగించాలి. ఆ తర్వాత గర్భంలోనే బిడ్డ లోపానికి వైద్యం చేసే వీలుంది అయితే ఈ పరిజ్ఞానాన్ని తప్పుడు ప్రయోజనాలకు ఉపయోగిస్తున్నారు సమాజంలోని కొందరు వ్యక్తులు గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్ష చేయిస్తున్నారు పరీక్షల్లో ఆడపిల్లని తెలితే అబార్షన్ చేయిస్తున్నారు.మగ పిల్లలతో పోలిస్తే ఆడపిల్ల నిష్పత్తి త్వరగా పడిపోయింది సమాజానికి ఆడపిల్లలు మగపిల్లలు ఇద్దరు సమానమే అని తెలియజేశారు ఈ చట్టం భ్రూణహత్యలను ఆపడానికి అలాగే క్షీణిస్తున్న లింగ నిష్పత్తిని అరికట్టడానికి ఉపయోగపడుతుందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్న వారికి చేసినవారికి ప్రోత్సహించిన వారికి చట్ట ప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 50 వేల వరకు జరిమానా విధించబడును అని తెలియజేశారు అలాగే బాల్య వివాహ నిర్మూలన చట్టం ఉమెన్ హెల్ప్ లైన్,డొమెస్టిక్ వైలెన్స్ యాక్ట్ మరియు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసుదేవరావు, డాక్టర్ సురేందర్, స్టాఫ్ నర్స్ లు గర్భిణీలు, మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# పీవీ నరసింహారావు కు ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

మధిర ఆర్.సి జూన్ 28. (జనంసాక్షి)
మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం స్థిత ప్రజ్ఞుడు, బహుభాషాకోవిదుడు, నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి మాజీ ప్రధానమంత్రి భారతరత్న పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అపూర్వమైన ఆర్థిక మందగమనాన్ని చూస్తున్న సమయంలో ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక మంత్రిగా పివిఎన్ రావు ఎంచుకున్నారు. నరసింహారావు-మన్మోహన్ సింగ్ ద్వయం విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చి భారత ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచారు . మరియు సరళీకరణను అత్యంత ప్రభావవంతమైన పద్ధతిలో ప్రవేశపెట్టి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారు. ఇది భారతదేశంలో అన్ని రంగాలలో శ్రేయస్సు మరియు అభివృద్ధిని తీసుకువచ్చిందని తన సాహసోపేత ఆర్థిక సంస్కరణల ద్వారా భారతదేశాన్ని సుసంపన్నం మరియు స్వావలంబన పథంలో నడిపించిన మాజీ



ప్రధాని దివంగత పీవీ నరసింహారావు దార్శనికుడని భారతదేశ ఆర్థిక పరివర్తన మరియు దేశ నిర్మాణానికి ఆయన చేసిన విపరీతమైన సహకారం ఎల్లప్పుడూ గౌరవించబడుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ మండల కో ఆప్షన్ సభ్యులు జాకీర్ హుస్సేను పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, పత్తేపరపు సంగయ్య, సంపసాల రామకృష్ణ మధిర పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, మాగం ప్రసాద్, మైలవరపు చక్రి, ఆవుల శీను మొదలగు వారు పాల్గొన్నారు.

# నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి పీవీ నరసింహారావు

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్

ఖమ్మం అర్బన్,జూన్28(జనంసాక్షి)
జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మెన్ రాయల నాగేశ్వరరావు, నగర



కార్పొరేషన్ మేయర్ పునుకొళ్ళు నీరజ లు దివంగత నేత భారతదేశ మాజి ప్రధాని స్వర్గీయ శ్రీ పి వి నరసింహరా వు గారి జయంతి ని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ....బహుభాషా కోవిదుడు నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి పీవీ నరసింహారావు అని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరిచేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. అనతరం నగర కార్పొరేషన్ మేయర్ పుణుకొల్లు నీరజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మెన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ..తెలంగాణ ముద్దు బిడ్డగా ప్రధాన మంత్రి హోదాలో ఆయాన దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర %ాదీజ% సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు %దీ ఎ% రబ్బానీ,జిల్లా %×చీఖజ%, మైనారిటీ,%ాజ% సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, దుద్దుకూరి వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, ఆళ్ళ అంజిరెడ్డి, రఘునాథపాలెం మండల అధ్యక్షులు భూక్యా బాలాజి నాయక్,జిల్లా %ాదీజ% సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, గజ్జి సూర్యనారాయణ, జిల్లా నాయకులు శెట్టి రంగారావు,%వీణ¯% పాషా, నగర కాంగ్రెస్ నాయకులు బీరెడ్డి రమేశ్, గడ్డం వెంకటయ్య, రజి, కొలిపొంగు రమేశ్, శ్రీదేవి, ప్రతిభారెడ్డి, సంపటం నరసింహారావు, వాసిమ్ ,తవిడబోయిన రవి,భూక్యా సురేష్ నాయక్, గాదర్ బాబు, నూకారపు వేంకటేశ్వర్లు, మహమ్మోద్, కాసిబోయిన శ్రీను, జయ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి పాలనలో పెరుగుతున్న ఆర్థిక అంతరాలు

## మతోన్మాదులను హెచ్చరించిన ఎన్నికల ఫలితాలు

## విస్తృతి, బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ




ఖమ్మం అర్బన్,జూన్28(జనంసాక్షి)
బిజెపి పాలనలో దేశంలో ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయని అతి కొద్ది మంది చేతుల్లో దేశ సంపద పోగుబడుతుందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ ఆరోపించారు. భవిష్యత్తులో భారత ఆర్థిక -వ్యవస్థ కొందరి గుప్పెట్లో చేరడం ద్వారా ఆర్థికంగా దేశం ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొవాల్సి వస్తుందని -ఆయన హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో పోటు ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు, మోడీ అనుకూల సంస్థలు కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని కూలగోడుతుంటే మరో పక్క పేదలు మరింత పేదలు -అవుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రపంచంలో పేదరికం గణనీయంగా పెరుగుతున్న దేశాల్లో భారతదేశం కూడా ఒకటన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ఒక కుదుపుకు గురవుతుంటే ప్రధాని మోడీ మాత్రం అబద్ధాలు చెబుతూ దేశం ఆర్థికంగా వెలిగిపోతుందని ప్రధాని మోడీ చంకలు గుద్దుకుంటున్నారని కాని వాస్తవ పరిస్థితులు ఇందుకు -విరుద్ధంగా ఉన్నాయని నారాయణ తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలిచినప్పటికీ దాని పరిస్థితి చావు తప్పి కన్ను లోట్టబోయినట్లయిందని ఆయన తెలిపారు. బిజెపి 400 సంఖ్య ఎందుకు రాలేదో అర్థం చేసుకోవాలన్నారు. -మతోన్మాద శక్తులకు ఈ ఎన్నికలు ఒక గుణపారం లాంటివని ఏ మతాన్ని చూపి లబ్ది పొందాలని బిజెపి ప్రయత్నించిందని ఆయన తెలిపారు. అయోధ్య రామాలయాన్ని చూపి ఓట్లు దండుకోవాలని చూస్తే చివరకు రామాలయం ఉన్న ఎంపి స్థానం పైజాబాద్ను బిజెపి కోల్పోయిందన్నారు. ఈ ఎన్నికలు మతోన్మాద శక్తులకు ఒక హెచ్చరిక లాంటివని నారాయణ తెలిపారు. బలమైన ప్రతిపక్షం లోక్సభలో ఉండడాన్ని సిపిఐ స్వాగతిస్తుందని -ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రధాన సమస్యల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించాలని నారాయణ -సూచించారు. రైతుబంధు, రుణమాఫీ తో పాటు ఇతర ప్రజా సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. బొగ్గు బ్లాకుల వేలాన్ని అడ్డుకునేందుకు జరుగుతున్న పోరాటాల్లో కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో నిలవాలన్నారు.కేంద్రాన్ని నిలువరించేందుకు ఇది సరైన మార్గమని ఆయన అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను బొగ్గు బావులప్రైవేటీకరణను అడ్డుకుంటామని బొగ్గు బ్లాకుల వేలం పాటలను తక్షణం నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ విస్తరణ బలోపేతం పై దృష్టి సారించనున్నామని నారాయణ తెలిపారు.గ్రామశాఖల బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించనున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ క్యాడర్ను సంసిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టగా ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజాపాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ ను ఏరియా హాస్పిటల్గా కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలి

### ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బందెల అశోక్ మహారాజ్ హాస్పిటల్ సూపరిండెంట్ వీరన్న కు వినతి



రామన్నపేట, జూన్ 28 (జనంసాక్షి)

రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ ను ఏరియా హాస్పిటల్ గా కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బందెల అశోక్ మహారాజ్ ప్రభుత్వాన్ని కోరారు.రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి నేటికి 71 సంవత్సరాలు అవుతుంది. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా ఉన్న హాస్పిటల్ ను 2006 -07 కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లాలో భువనగిరి, హుజూర్నగర్, మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్ తో పాటు రామన్నపేట హాస్పిటల్ ను ఏరియా హాస్పిటల్ గా ప్రకటించారు. నాడు ముఖ్యమంత్రి రోశయ్య కాలంలో హుజూర్నగర్ ఏరియా హాస్పిటల్ గా అప్గ్రేడ్ చేసి 100 పడకల హాస్పిటల్ గా మార్చారు. మిగతావి చేయలేదు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మిర్యాలగూడెం, నకరేకల్, దేవరకొండ, నాగార్జునసాగర్ లను ఏరియా హాస్పిటల్ గా అప్గ్రేడ్ చేసి 100 పడకల హాస్పిటల్ గా మార్చారు. కానీ రామన్నపేట హాస్పిటల్ పేరుకు ఏరియా హాస్పిటల్ రికార్డుల్లో మాత్రం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా కొనసాగుతున్నది. నాటి ఎమ్మెల్యేలు ప్రయత్నాలు చేసినా ఏరియా హాస్పిటల్ గా మారలేదు. కొంతమంది ఉద్యమకారులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేస్తున్న ఈటల రాజేందర్ కు వినతి పత్రం ఇచ్చారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేసిన హరీష్ రావుకు వినతి పత్రం ఇచ్చారు. రామన్నపేట హాస్పిటల్లో 100 పడకల హాస్పిటల్ గా మార్చాలని కానీ వారు నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండడం వలన ఈ ప్రాంత నాయకులకు వంద పడకల హాస్పిటల్ గా మారితే వచ్చే ప్రయోజనాల మీద అవగాహన లేక పోరాటం చేయడంలో వెనుకబడి పోయారని అన్నారు. రామన్నపేట హాస్పిటల్ ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాన్పులు చేయడంలో మొదటి స్థానం తీసుకున్నది ప్రస్తుతం చౌటుప్పల్ ఏరియా హాస్పిటల్ గా అప్గ్రేడ్ అయినది కానీ రామన్నపేట సిహెచ్సిగా కొనసాగుతున్నది. తక్షణమే వంద పడకల హాస్పిటల్ చేయాలి లేదా యాదాద్రి జిల్లాలో జిల్లా హాస్పిటల్ లేదు కావున రామన్నపేట హాస్పిటల్ ను జిల్లా హాస్పిటల్ గా మార్చాలన్నారు. అన్ని విభాగాలకు సంబంధించిన డాక్టర్స్ ని తక్షణమే నియమించాలని, మార్కూల ప్రాంతమైన రామన్నపేటకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు నిత్యం వందల సంఖ్యలో ఈ హాస్పిటల్ కి వస్తారు. అందరికీ అందుబాటులో ఉన్నది అన్ని విభాగాల డాక్టర్స్ సుమారు 24 మంది ఉండాలి తక్షణమే జనరల్ సర్జన్, న్యూరో సర్జన్, డెంటల్ డాక్టర్, ఈ ఎన్ టి డాక్టర్, ఆర్థోపెటిక్, స్కిన్ స్పెషలిస్ట్, జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్ అన్ని విభాగాలకు సంబంధించిన డాక్టర్స్ ని పూర్తిస్థాయిలో కావాలి గత పాలకులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన వినతి పత్రాలు లాగా మిలిగాయి కానీ రామన్నపేట ఏరియా హాస్పిటల్ గా అప్గ్రేడ్ కాలేదు తక్షణమే జిల్లా హాస్పిటల్ గా మార్చాలి, పరిసర మండలాలకు అవసరమయ్యే విధంగా రామన్నపేట హాస్పిటల్ జిల్లా హాస్పిటల్ మార్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ మల్లేష్ మహారాజ్, నరేందర్ మహారాజ్, గోవర్ధన్ మహారాజు, స్వామి మహారాజ్ నాగరాజ్ మహారాజు,దిలీప్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతల మాయంగా మారిన రోడ్లు..





ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని గొడ్డేటి మధు యాదవ్ అన్నారు.ఇప్పటికే ఆ రోడ్డు శంకుస్థాపన అయ్యి కూడా దాదాపు 9 నెలలు అవుతున్నా రోడ్డు పనులు మొదలు కానీ పరిస్థితి, ఈ రహదారిలో గుంతలు మిట్టల వల్ల స్కూలు వ్యాన్లు, ఆటో లు కంట్రోల్ అవ్వక గుంతల్లో పడే పరిస్థితి ఏర్పడింది. ఈ రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ సమస్యలను ఎదుర్కొంటున్న వారే. ఈ రోడ్డుపై టిప్పర్లు తిరగడం వల్ల దుమ్ము వల్ల ఆ చుట్టు పక్కల పంట పొలాలు నష్టపోవడం, ముందు ఏం కనపడక ప్రయాణికులు ఇబ్బంది పడటం, ప్రజలు అనారోగ్యం పాలవడం జరుగుతుంది. కావున టిప్పర్లను తిరగకుండా చూడాలని మండల అధికారులను కోరుతున్నారు....

## అభ్యాస కేంద్రాలు - మసీదులు

ఖమ్మం:బ్యూరో, జూన్28,(జనంసాక్షి:)

ఎల్లప్పుడూ సందడిగా ఉండే నగరాలు, పట్టణాలలో, మసీదులు ముస్లిం సమాజపు ప్రార్థన స్థలాలుగా వాటి సాంప్రదాయ పాత్రను మించి నేడు సమావేశ చిహ్నాలుగా సామాజిక పురోగతిని పెంపొందించే శక్తివంతమైన కేంద్రాలుగా నిలుస్తూ జ్ఞాన పరిణామపు సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి.మసీదుల చరిత్రను నేర్చుకునే కేంద్రాలుగా ప్రతిబింబించడంలో, ప్రవక్త ముహమ్మద్ ప్రాముఖ్యత ఎన్నదగినది. మదీనాకు వచ్చిన తర్వాత ప్రవక్త చేసిన మొదటి పని మసీదును స్థాపించడం, ప్రార్థనా స్థలంగా, మతపరమైన సమావేశానికి దాని అత్యంత ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం జరిగింది. కాలక్రమేణా, హజ్రత్ అబూ బకర్, హజ్రత్ ఉస్మాన్తో సహా వారి వారసులు, పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మసీదు నిర్వహణ, విస్తరణకు పూనుకున్నారు. నిజానికి, మసీదు కేవలం కేవలం ప్రార్థన కోసమే ఉద్దేశించిందేకాక వ్యక్తిగత వ్యవహారాల నుండి సమాజ నిర్మాణం వరకు అనేక విషయాలపై సంప్రదింపులు, చర్చలకు వేదికగా నిలిపారు. మసీదు అక్కడ జమకూడే వారి భౌతిక, మేధో, ఆధ్యాత్మిక అవసరాలను తీర్చడంతోపాటు సంపూర్ణ సంరక్షణకు కేంద్రంగా ఉంది. మతపరమైన బోధన తో పాటు, ఇది ఇస్లామిక్ న్యాయశాస్త్రం, వైద్య సహాయం, పేదలకి జీవనోపాధిని అందించింది. ఇది ఆధ్యాత్మిక సాఫల్యం, సామాజిక సంక్షేమం యొక్క పరస్పర అనుసంధానాన్ని గుర్తిస్తుంది.చరిత్రలో, మసీదు ప్రార్థనా మందిరాల తో పాటు బహుముఖ ప్రయోజనాలు తీర్చేవి. ఇవి జ్ఞానోదయ దీపస్తంభాలు, పండితులు ఆలోచనలను మార్పిడికి, తత్వాల చర్చకి, జ్ఞాన లోతులను శోధించడానికి కూడుకునేవారు. బాగ్దాద్లోని హౌస్ ఆఫ్ విజ్డమ్, మొరాకోలోని ఫెజ్లోని అల్-ఖరావియిన్ మసీదులు మధ్య యుగాలలో మేధో సంభాషణను రూపొందించడంలో జ్ఞాన సంరక్షణ లో కీలక పాత్ర పోషించాయి. కాగా, నేటి సంక్లిష్ట ప్రపంచ%శీ% లో విమర్శనాత్మక ఆలోచన, ఆవిష్కరణ సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించే అభ్యాస కేంద్రాల అవసరం గతంలో కంటే ఎక్కువగా ఉంది. మసీదులు, ముస్లిం సమాజాలలో ఈ శూన్యతను పూరించడానికి ఉన్నాయి. ఆలోచింపజేసే ఉపన్యాసాలు, సమావేశాలు, వర్క్షాప్లు ద్వారా, విజ్ఞాన శాస్త్రం, కళలు, సాహిత్యం వంటి విభిన్న నేపథ్యాల వ్యక్తులు నుండి విజ్ఞానం సరిహద్దులను అధిగమించి వ్యాప్తి చెందుతుంది.ఈ దృష్టి తో మసీదు పరమార్ధాన్ని విస్తరించడం ద్వారా ఈ పవిత్ర స్థలాలను పునరుజ్జీవింపజేయాలి. ప్రవక్త ముహమ్మద్ ,అతని సహచరుల ప్రేరణతో సెమినార్లు, సంస్కృతిని పెంపొందించడం ద్వారాప్రార్థనా మందిరాల పునరుజ్జవనానికి తోడ్పడ్డారు.

### ఆసుపత్రి కార్మికులకు వేతనాల పెంపుకై

## 3న డియం ఈ ముట్టడికి తరలి రండి

### పల్లా దేవేందర్ రెడ్డి తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి



నల్గొండటౌన్, జూన్ 28(జనంసాక్షి)

ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ సూపర్వైజర్ కార్మికులకు కనీస వేతనాల పెంపుకై జూలై మూడవ తేదీన చలో (డీఎంఈ ) వైద్య విద్య సంచాలకుల కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ )రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్ర ఆసుపత్రి వద్ద జరిగిన మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ ను సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పారదర్శకంగా అందడం లేదని కార్మికులు తీవ్రమైన ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం ప్రతి కార్మికునికి 15600 రూపాయల నుండి పిఎఫ్ ఈఎస్ఐ కటింగ్స్ పోను 13600 రూపాయలు నేరుగా కార్మికుని ఖాతాలో జమ కావలసి ఉందని ఇదే జీవో 60 కింద ప్రభుత్వ వైద్య రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి అమలవుతున్న థర్డ్ పార్టీ ఏజెన్సీ కింద పనిచేస్తున్న పారిశుద్ధ్య పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు మాత్రం అమలు కాకపోవడం శోచనీయమన్నారు. అప్పటి డిఎంఈ కాంట్రాక్టర్లకు దోచి పెట్టే విధంగా దొడ్డి దారిన తప్పుడు సర్క్యులర్ విడుదల చేసి కార్మికులను తీవ్రమైన అన్యానికి గురి చేశారని అన్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేలకు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వైద్య విద్యా సంచాలకులు కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి ఆసుపత్రి కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ సెలవులు అమలు చేయాలని కోరారు.ఆస్పత్రిలో తొలగించిన కార్మికులను మానవత దృక్పథంతో విధుల్లోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు యాదగిరి ఎల్లమ్మ పద్మ సబిత మనెమ్మ మల్లిక విజయ్ వెంకటమ్మ శ్రీదేవి పార్వతమ్మ మౌలాబి నాగమణి, అరుణ విజయ రేణుక , భాగ్యమ్మ,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు విత్తనాలు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి.. ఏడీఏ శ్రీ లక్ష్మీ

చింతపల్లి జూన్ 28( జనం సాక్షి)

ఫర్టిలైజర్ డీలర్లు రైతులకు ఎరువులు, విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని దేవరకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు శ్రీలక్ష్మి అన్నారు...చింతపల్లి మండలం మాల్ లో ఫర్టిలైజర్ డీలర్లకు ఏర్పాటుచేసిన సమావేశంలో ఏడీఏ శ్రీ లక్ష్మి మండల వ్యవసాయ అధికారి పి శ్రావణి కుమారి, పాల్గొన్నారు.. ఏడీఏ మాట్లాడుతూ రైతులకు ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచాలని అలాగే పురుగుమందులను ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఎమ్మార్పీ కి మించి అధిక ధరలకు విక్రయిస్తే దుకాణా దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, దుకాణాలను సైతం సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఎరువుల అమ్మకపు వివరాలను రికార్డుల్లో ప్రతిరోజు పొందుపరచాలని సూచించారు .అలాగే రైతులను ఉద్దేశించి వానాకాలం వేసిన పంటల వివరాలను సర్వేనెంబర్ వారీగా వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మధు, శ్రీలత, డీలర్లు యాదయ్య, వాసా శ్రీను,వెంకటయ్య, ప్రసాదు,శ్రీశైలం, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు...



# రామన్నపేట హాస్పిటల్ ను వంద పడకల హాస్పిటల్ గా మార్చాలి

## తెలుగు యువత మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్

రామన్నపేట, జూన్ 28 (జనంసాక్షి)
రాను పెట్ట హాస్పిటల్ ను 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని తెలుగు యువత మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బిగ్ ప్రభుత్వాన్ని కోరారు.రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని 1953 - 54 సంవత్సరంలో ఏర్పాటు చేశారు. నేటికి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న ఈ ఆసుపత్రి నాడు చౌటుప్పల్,గుండాల, మోత్కూర్, ఆత్మకూర్, చిట్యాల, నార్కట్ పల్లి, వలిగొండ శాలిగౌరారం మండలాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని రామన్నపేట ఆసుపత్రిని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మార్చారు.అప్పడి నుండి ఎంతో మంది రోగులు ఈ ఆసుపత్రి నుండి సేవలు వినియోగించుకుంటున్నారు. 2006 - 07 లో అప్పడి కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖరరెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లాలో రామన్నపేట, భువనగిరి, హుజూర్నగర్, మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్ హాస్పిటల్ ను ఏరియా హాస్పిటల్ గా ప్రకటించారు. రోశయ్య ముఖ్యమంత్రి గా ఉన్న కాలంలో హుజూర్నగర్, ను ఏరియా హాస్పిటగా మార్చారు. అది ప్రస్తుతం 100 పడకల హాస్పిటల్ కొనసాగుతుంది.తదనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వంలో మిర్యాలగూడెం, నకరేకల్, దేవరకొండ, నాగార్జునసాగర్, ను కూడా ఏరియా హాస్పిటల్ గా మార్పు చేశారు.అవి కూడా ప్రస్తుతం 100 పడకల హాస్పిటల్ గా మారినవి... కానీ రామన్నపేట ఆసుపత్రి మాత్రం నేటికి రికార్డు పరంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా కొనసాగుతుందన్నారు. ఈ విషయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రభుత్వాలకు ఎన్ని సార్లు రామన్నపేట ఆసుపత్రిని ఏరియా ఆసుపత్రి గా మార్చి 100 పడకల ఆసుపత్రికి మార్చాలని విన్న వించిన నేటికి రామన్నపేట ఆసుపత్రిని చిన్న చూపు చూస్తూ ఈ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నారు.ప్రస్తుతం ఈ ఆసుపత్రి



దయనీయంగా మారింది.ఎంతో మంది రోగులు వస్తున్న ఈ ఆసుపత్రిలో డాక్టర్ల కొరత ఉన్నది.భవనం పురాతనము అయ్యింది.ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు భయపడుతున్నారు..గత ప్రభుత్వం ఆర్భాటంగా ఆసుపత్రి మంజూరు చేశామని గొప్పలు చెప్పు శంకుస్థాపన చేసి ప్రజల ఆగ్రహానికి గురి అయ్యింది ప్రభుత్వం మారింది.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఈ ఆసుపత్రి మీద ఆలోచన చేసి ఏరియా ఆసుపత్రిగా మార్చి 100 పడకల ఆసుపత్రిగా మార్పు చేసి నూతన భవనం నిర్మాణం చేసి అన్ని సదుపాయాలు కల్పించి డాక్టర్ల కొరత లేకుండా అన్ని సదుపాయాలు కల్పించు విదంగా చూసుకోవాలని పజాల్ బేగ్ ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వీరన్న ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్, బీసీ సెల్ నాయకులు పున్న వెంకటేశం, మండల కార్యదర్శి ఉప్పల ప్రభాకర్, పోచబోయిన మల్లేశం, గంజి వీరయ్య, నీలం నరేష్, కుర్మ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సందే ఇద్దయ్య మృతి బాధాకరం..

చింతపల్లి జూన్ 28(జనం సాక్షి)
సందే ఇద్దయ్య మృతి బాధాకరమని కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం, తీదేడు (వెంకటంపేట)గ్రామానికి చెందిన సందే ఇద్దయ్య అనారోగ్యంతో మరణించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు..మృతుని కుమారునికి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం కాయితి జితేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, పల్లెటి నర్సింహ,సందే లక్ష్మయ్య,మల్లి యాదయ్య, కటపాక వెంకటయ్య,సందే చంద్రయ్య,ఉడుత లింగయ్య,సందే అంజయ్య,సందే కిరణ్,రాజయ్యసాయి,వెంకటయ్య,రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# జూలై 1 నుండి అమలయ్యే కొత్త క్రిమినల్ చట్టాలను వెంటనే రద్దు చేయాలి

## ఎండి మజీద్, మామిడి వెంకట్ రెడ్డి ల డిమాండ్

అడిషనల్ కోర్టు ముందు నిరసన తెలుపుతున్న న్యాయవాదులు



రామన్నపేట, జూన్ 28 (జనంసాక్షి)
జూలై 1 నుండి అమలయ్యే కొత్త క్రిమినల్ మేజర్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్ మాజీ ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రామన్నపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ముందు ప్లే కార్డులతో నిరసన తెలిపిన అనంతరం వారు మాట్లాడుతూ ఆర్టికల్ 21 ద్వారా రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కొత్త చట్టాలు ద్వారా కోల్పోతున్నామని అన్నారు. న్యాయ వ్యవస్థ పై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని వెంటనే క్రిమినల్ మేజర్ చట్టాలను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్య క్షుడు పాల్వంచ జగతయ్య, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గాలి లింగయ్య, మాజీ కార్యదర్శి నకిరెకంటి మొగులయ్య, యాదాసు యాదయ్య, దినేష్ కుమార్, సుక్క శ్రవణ్ కుమార్ , నోముల స్వామి, దంతూరి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎం,ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి



నేరేడుచర్ల (జనంసాక్షి)
న్యూస్.డీసీఎం ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల రాజీవ్ నగర్ చెందిన షేక్ యూసఫ్(55) అతను ఉదయం తన మోటార్ సైకిల్ పై నేరేడుచర్ల నుండి మిర్యాలగూడ వెళుతుండగా మార్గ మధ్యలో నేరేడుచర్ల శివారులో అవని రైస్ మిల్ వద్దకు చేరుకోగానే మిర్యాలగూడ వైపు నుండి వస్తున్న డీసీయం డ్రైవర్ బాషణబోయిన సిద్ది రాములు, అతివేగంగా అజాగ్రత్తగా నడిపి షేక్ యూసఫ్ యొక్క మోటర్ సైకిల్ కి ఎదురుగా టక్కర్ ఇవ్వగా అతని తలకు కాళ్ళకు తీవ్ర గాయాలయ్యాయి,అక్కడికక్కడే మరణించాడు.మృతిని కుమారుడు యునాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు.

# దేవరకొండ ఆర్టీసీ డిపోను సందర్శించిన రీజనల్ మేనేజర్ రాజశేఖర్

## మహాలక్ష్మి పథకంపై డ్రైవర్లు, కండక్టర్లకు, సిబ్బందికి సూచనలు, సలహాలు ఉద్యోగులు "లక్షే లక్ష్యం" చాలెంజ్ ను చేరుకోవాలి..





దేవరకొండ జనం సాక్షి జూన్ 28
దేవరకొండ ఆర్టీసీ డిపోను నల్గొండ రీజనల్ మేనేజర్ రాజశేఖర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డిపోను,బస్ స్టేషన్ ను పరిశీలించిన అనంతరం డిపో ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం సంస్థ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగులు కష్టపడి పనిచేసి "లక్షే లక్ష్యం" చాలెంజ్ ను చేరుకోవాలని అన్నారు. మహాలక్ష్మి పథకంపై డ్రైవర్లు, కండక్టర్లకు, సిబ్బందికి సూచనలు, సలహాలు అందజేశారు. మహిళల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించా లన్నారు. మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని, నిజాయితీతో విధులు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. దేవరకొండ డిపోను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. ఈ సందర్భంగా డిపో ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.బస్ డిపో పరిధిలో ఉన్న వ్యాపార దుకాణలదారులు ఎంఆర్పి రేట్ కంటే ఎక్కువ ధరలో వస్తువులు అమ్మకాలు చేస్తే వాళ్ళ పై కఠినమైన చర్యలు చేపట్టాలని కోరారు.ప్రయాణికులు బస్సు లో ప్రయాణానికి సహకరించి, బస్సునీ శుభ్రంగా ఉంచుకోవాలని, అదేవిధంగా ఏమన్నా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం మాధవి, ఇంచార్జి డీఎం బీ.పాల్, అసిస్టెంట్ మేనేజర్ పి.సైదులు, ఎంఎఫ్ సునీత, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు అందజేత



చిట్యాల జూన్ 28(జనం సాక్షి):
చిట్యాల మున్సిపాలిటీ 9వ వార్డులో ఉంటున్న ఎస్ కే లాల్ బి కి కాలు చేయి పడిపోయి అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో కౌన్సిలర్ బెల్లి సత్తయ్య శ్రీ సత్యసాయి సేవా సంస్థ కు విషయం తెలియజేయడంతో ట్రస్ట్ సభ్యులు మేడిశెట్టి ఝాన్సీ చందా నాగలక్ష్మి సహకారంతో నిత్యఅవసర సరుకులను అందజేయడం జరిగింది. అనంతరము దాతలు సహకారంతో కౌన్సిలర్ బెల్లి సత్తయ్య రు.7200 నగదు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడిశెట్టి అంజయ్య,చందా వెంకటేశ్వర్లు, నర్రా బిక్షం రెడ్డి, బెల్లి నరేష్ పాల్గొన్నారు.

# యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి



కొండమల్లేపల్లి జూన్ 28 జనం సాక్షి :
కొండమల్లేపల్లి పట్టణ కేంద్రం హైదరాబాద్ రోడ్డు లో గల ఎస్వీ షాపింగ్ మాల్ యందు నూతనంగా నిర్ణీత రుసుముతో కార్ పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఎస్వీ కార్ పార్కింగ్ ను కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నూతన ఆలోచనలతో యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పార్కింగ్ కాంట్రాక్టర్ బొడ్డుపల్లి బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, ప్రెస్ అస్సోసియేషన్ మండల అధ్యక్షులు ఎరుకొండ రాము,తోటపల్లి వెంకటయ్య,తోటపల్లి శ్రీను, వరికుప్పల శ్రీను, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు తోటపల్లి కళమ్మ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్యా నాయక్,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామావత్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# అందిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

## అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్..





కూసుమంచి జూన్ 28 (జనంసాక్షి) : యువత మెగా జాబ్ మేళాను సద్వి నియోగం చేసుకుని, ఉద్యోగావకాశాలు పొందాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలం పాలేరు లోని బి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్లో తెలంగాణ యువజన సర్వీసుల శాఖ, టిజిఎస్ టిఇపి, హైదరాబాద్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేలాదిమంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు వివిధ కంపెనీలు మెగా జాబ్ మేళా ను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, మెగా జాబ్ మేళాకు వచ్చినవారు ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హైదరాబాద్, వరంగల్ తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన 65 పైగా కంపెనీలు, 5000 పైగా ఉద్యోగావకాశాలను కల్పిం చేందుకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నా యని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక ఫ్రెషర్ కి ఆఫ్ క్యాంపస్ ద్వారా ఇది మంచి అవకాశమని అన్నారు. ఎక్కడ అవకాశాలు ఉంటే, అక్కడకి వెళ్ళడానికి సిద్ధంగా ఉండాలని, వచ్చిన ఏ చిన్న అవకాశమైనా విడిచి పెట్టక, ఒక్కో మెట్టు ఎదుగుతూ, లక్ష్యం చేరాలన్నారు. ప్రతి ఉద్యోగం ఒక పాఠం వంటిదని, ప్రతి ఉద్యోగంలో ఎంతో నేర్చుకోవచ్చుని, నైపుణ్యం, అనుభవం పొంది కెరీర్ పరంగా ఎదగాలన్నారు. ఇప్పుడు పొందే ఉద్యోగాలతో ఉపాధి పొందుతూ, మన కాళ్ళ మీద మనం నిలబడి, ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధం కావాలన్నారు. యువత, విద్యార్థులు అర్హతలను బట్టి ఉద్యోగావకాశాలను పొందాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా మెగా జాబ్ మేళాలో ఆర్డర్ పొందిన ఆఫర్ లేటర్లను అందజేశారు. ఇట్టి మెగా జాబ్ మేళా కు 2014 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, వివిధ కంపెనీలకు 571 మంది యువత ఎంపికయి, నియామక ఉత్తర్వులు పొందారని, 1043 మంది యువత మొదటి రౌండ్ ఇంటర్వ్యూ పూర్తి చేసుకొని, రెండో రౌండ్ ఇంటర్వ్యూకి అర్హత పొందినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఉద్యోగార్థు లకు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, కూసుమంచి ఎంపిపి బి. శ్రీనివాస్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ బాధ్యుడు శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, సిఐ జనార్దన్, కూసుమంచి మండల పరిషత్ సభ్యుడు మాదాసు ఉపేందర్, వివిధ కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగార్థులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణానికి కొలతలు

## - రోడ్డు మధ్య నుండి 50 అడుగులకు మార్కింగ్

## - కొలత పెట్టకుండా అడ్డుకున్న బిఆర్ఎస్ నేత





చంద్రుగొండ జూన్ 28 (జనంసాక్షి) : చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుండి జూలూరుపాడు రోడ్డు కు ఇరువైపుల సుమారు 3.2 కోట్ల రూపాయలతో డ్రైనేజీ నిర్మాణానికి శుక్రవారం ఆర్ అండ్ బి అధికారులు మార్కింగ్ ఇచ్చారు. రోడ్డు మధ్య నుంచి 50 అడుగులకు కొలతలు పెట్టారు. ఈ క్రమంలో కొలత పెట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు మేడా మోహనరావు కు చెందిన ఇంటి గేటు దాటి లోనికి వెళ్తుండగా మోహన్ రావు అడ్డుకున్నారు. ఎంత దూరం మార్కింగ్ చేస్తున్నారో చెప్పాలని అడిగారు. అధికార పార్టీ నాయకులను వెంటబెట్టుకొని ఇంటి యజమానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎంత దూరం మార్కింగ్ చేస్తున్నారో చెప్పకుండా సరాసరి లోనికి ప్రవేశించడమేంటని ప్రశ్నించారు. పోలీసులను వెంటబెట్టుకుని మార్కింగ్ చేయాల్సిన అవసరం ఏముందని ఈ పరిణామాలు సామాన్యులను భయభ్రాంతులకు గురి చేయడమేనని ఆరోపించారు. దీంతో అక్కడి నుంచి అధికారులు మార్కింగ్ పెట్టకుండానే ముందుకు సాగారు.

# ప్రమాదం అంచున విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్..!!

## - పాఠశాలకు దగ్గర్లో ఉన్నా పట్టింపు శూన్యం

## - భయాందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు




మునగాల, జూన్ 28(జనంసాక్షి): పాఠశాలకు దగ్గర్లో ఓ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. అంతే కాకుండా దానికి సంబంధించిన తీగలు తక్కువ ఎత్తులో ఉండడంతో ఏక్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. విషయానికొస్తే.., మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పక్కనే విద్యుత్ శాఖ వారు ట్రాన్స్‌ఫార్మర్ ను అమర్చారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఎలాంటి రక్షణ వలయం లేకపోవడంతో ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ముందు రోజుల్లో ఎలాంటి ప్రమాదం సంభవించక ముందే సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేయాలని, లేదా ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తును పెంచి విద్యుత్ కు సంబంధించిన తీగలు అక్కడ ఎలాంటివి లేకుండా చూడాలని ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



### రైతు కుటుంబానికి ఎక్స్ గ్రేసియా

చంద్రుగొండ జూన్ 28(జనంసాక్షి): ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన రావికంపాడు గ్రామ రైతు కుక్కల శ్రీనివాస్ కుటుంబానికి శుక్రవారం ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ను విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ యాసిన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరసింహారావు, సబ్ ఇంజనీర్ కబీర్ సిబ్బంది పాల్గొన్నారు.

### చౌటుప్పల్ మున్సిపల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా సుంకరి జంగయ్య గౌడ్ నియామకం



చౌటుప్పల్ జూన్ 28(జనంసాక్షి): చౌటుప్పల్ మున్సిపల్ లో జరిగిన టీడీపీ పార్టీ సమావేశంలో మునుగోడు నియోజకవర్గ ఇన్చార్ బడుగు లక్ష్మయ్య సమక్షంలో టీడీపీ పార్టీ మున్సిపల్ అధ్యక్షులుగా సుంకరి జంగయ్య గౌడ్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,ఈ సందర్భంగా బడుగు లక్ష్మయ్య మాట్లాడతూ పార్టీ బలోపతానికి కృషి చేయాలని తెలిపారు, జంగయ్య గౌడ్ మాట్లాడుతూ తన నియమానికి సహకరించిన టీడీపీ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్ బడుగు లక్ష్మయ్య మరియు సీనియర్ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, గుమ్మడి అంజిరెడ్డి,వర్కాల వెంకటేష్ గౌడ్,తడక కోటేష్,పాశం రఘుపతి, గంగిబోయిన తేజ కృష్ణ,చిలువేరు రాజు, గోవిందా చారిలకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ పార్టీ సేవకై కట్టుబడి ఉంటారని తెలిపారు.

## నూతన కలెక్టర్ ను కలిసిన డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

కొత్తగూడెం,జూన్ 28 (జనంసాక్షి): భద్రాద్రి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జితేష్ వి పాటిల్ ను డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మర్యాద పూర్వకంగా కలిసి నోట్ బుక్ లను కలెక్టర్ కు అందించి శుభాకాంక్షలు తెలిపారు. సుజాతనగర్ లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ నిలిచిపోయి ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యతో పాటు పెండింగ్ లో పలు అభివృద్ధి పనులను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారని నాగాసీతారాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు చింతిర్యాల రవి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్న, కొత్తగూడెం ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జున్ రావు, రౌతు నర్సింహారావు, బొబ్బల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల ఫోరం కన్వీనర్‌గా గూని రాజు



రామన్నపేట, జూన్ 28 (జనంసాక్షి) మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఉద్యమకారుడు గూని రాజును ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ గా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆదేశాల మేరకు నియమించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్.కె చాంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి ఐడి కార్డులు ఇచ్చి 250 గజాల స్థలం ఇచ్చి 25 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల అధ్యక్షుడు నోముల శంకర్ సీనియర్ ఉద్యమకారులు డాక్టర్ నకిరేకంటి అశోక్, జినుక గోవర్ధన్, సండ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

ఖమ్మం టౌన్,జూన్28(జనంసాక్షి)
ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లు వాహనాలు డ్రైవింగ్ చేయవద్దని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు విద్యార్థులకు సూచించారు.నగరంలో మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ పోలీసుల తనిఖీలో అధిక సంఖ్యలో మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఈరోజు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నగరంలోని రిక్కబజర్ పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమేనని రోడ్డు ప్రమాదంలో ఏదైనా జరగరాని సంఘటన జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందని, తమ పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి వారిని ప్రోత్సహించవద్దని తల్లిదండ్రులకు,వాహనాల యజమానులకు సూచించారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి అన్ని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ కార్యక్రమం ద్వారా విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనల, మైనర్ డ్రైవింగ్



జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.మైనర్లు తెలిసి తెలియని డ్రైవింగ్ తో జరుగుతున్న ప్రమాదాలు దృష్టిలో ఉంచుకొని మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నామని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే కఠినంగా వ్యవహరిస్తు...మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై, వాహనాలు ఇస్తూ ప్రోత్సాహిస్తున్న తల్లిదండ్రులపై, వాహన యజమానులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతున్నారు. కార్యక్రమంలో సిఐ మోహన్ బాబు, ఎస్సై రవి, సాగర్, పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని,
# ఉద్యోగావకాశాలు పొందాలి
### అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్



ఖమ్మం, కూసుమంచి, జూన్28 (జనంసాక్షి) :
యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని, ఉద్యోగావకాశాలు పొందాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలం పాలేరు లోని బి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్లో తెలంగాణ యువజన సర్వీసుల శాఖ, టిజిఎస్ టిఇపి, హైదరాబాద్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేలాదిమంది యువతకు ఉద్యోగా వకాశాలు కల్పించేందుకు వివిధ కంపెనీలు మెగా జాబ్ మేళా ను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, మెగా జాబ్ మేళాకు వచ్చినవారు ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హైదరాబాద్, వరంగల్ తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన 65 పైగా కంపెనీలు, 5000 పైగా ఉద్యోగావకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక ఫ్రెషర్ కి ఆఫ్ క్యాంపస్ ద్వారా ఇది మంచి అవకాశమని అన్నారు. ఎక్కడ అవకాశాలు ఉంటే, అక్కడకి వెళ్ళడానికి సిద్ధంగా ఉండాలని, వచ్చిన ఏ చిన్న అవకాశమైనా విడిచి పెట్టక, ఒక్కో మెట్టు ఎదుగుతూ, లక్ష్యం చేరాలన్నారు. ప్రతి ఉద్యోగం ఒక పాఠం వంటిదని, ప్రతి ఉద్యోగంలో ఎంతో నేర్చుకోవచ్చని, నైపుణ్యం, అనుభవం పొంది కెరీర్ పరంగా ఎదగాలన్నారు. ఇప్పుడు పొందే ఉద్యోగాలతో ఉపాధి పొందుతూ, మన కాళ్ళ మీద మనం నిలబడి, ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధం కావాలన్నారు. యువత, విద్యార్థులు అర్హతలను బట్టి ఉద్యోగావకాశాలను పొందాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా మెగా జాబ్ మేళాలో ఆర్డర్ పొందిన ఆఫర్ లేటర్లను అందజేశారు. ఇట్టి మెగా జాబ్ మేళా కు 2014 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, వివిధ కంపెనీలకు 571 మంది యువత ఎంపికయి, నియామక ఉత్తర్వులు పొందారని, 1043 మంది యువత మొదటి రౌండ్ ఇంటర్వ్యూ పూర్తి చేసుకొని, రెండో రౌండ్ ఇంటర్వ్యూకి అర్హత పొందినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఉద్యోగార్థులకు శుభాభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, కూసుమంచి ఎంపిపి బి. శ్రీనివాస్, ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, సిఐ జనార్ధన్, వివిధ కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగార్థులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసి గ్రామాలలో వైద్య శిబిరాలు..
### - డాక్టర్ లక్ష్మీ సాహితి ఆధ్వర్యంలో...

బూర్గంపహాడ్ జూన్ 28 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వలస ఆదివాసి గిరిజన గ్రామాలలో కాలినడకన వెళ్లి శుక్రవారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. వలస ఆదివాసి గిరిజన గ్రామాలైన చింతకుంట, లక్ష్మయ్య గుంపు మోతే నుండి కాలినడకన డాక్టర్ ఎం లక్ష్మి సాహితీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. రెండు గుంపులలో ఉన్నవారి అందరిని సుమారు (96) వైద్యశిబిరాలలో పరిక్షించి వివిధ రకాలు మందులు పంపిణీ చేశారు. ఐదుగురు జ్వర బాధితులకు రక్తపరీక్షలు నిర్వహించారు. నలుగురు పిల్లలో గవదబిళ్ళలతో ఇబ్బంది పడుతున్న వారిని పరీక్షించి చికిత్స అందించారు. వైద్య శిబిరాలలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, కాచి చల్లార్చిన నీటిని వాడడం, ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూడడం గురించి వివంంచారు. ఒక గర్భిణీ



స్త్రీని, ఇద్దరు బాలింతలను పరిక్షించి, బిపి షుగర్ బాధితులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ సాహితి తో పాటు, హెచ్ ఈ ఓ రవి, హెచ్ వి. ఎస్ భవాని, ఎం ఎల్ హెచ్ పి జీవన, హెచ్ ఏ వెంకట్రావు, ఏ ఎన్ ఎం. పి సుందర వేణి, ఆశా వర్కర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన యాజమాన్య పద్ధతి, చేపలకు వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించిన డాక్టర్ శ్యాం ప్రసాద్

కూసుమంచి జూన్ 28 ( జనంసాక్షి )
: మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ మరియు పరిశోధన మండలి షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న "రీ సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్-అధునాతన సాంకేతిక పరిజ్ఞానం " అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం 2వరోజు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం మరియు సూర్యాపేట జిల్లాల నుంచి 25 మంది మత్స్య కారులుహాజరైనారు. డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ మాట్లాడుతూ రీసెర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్ లలో చేపలకు సంక్రమించే వివిధ రకాల వ్యాధుల గురించి మరియు వాటి యొక్క నివారణ చర్యల గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు.శ్రీ జి.శ్రీనివాసరావు బ్లాక్ టెక్నాలజీ మేనేజర్,ఆత్మ,అశ్వరావుపేట డివిజన్, భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ "సీడ్ ప్యాకింగ్, మేత యాజమాన్యం మరియు చేప పిల్లల రవాణాలో తీసుకోవలసిన మెలకువలను గురించి మరియు రీసర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్స్ లలో చేప పిల్లలను స్టాకింగ్ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి మాట్లాడుతూ తెలంగాణ షెడ్యూల్డ్ కులాల మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించారు.ఈరోజు కార్యక్రమంలో మత్స్యకారులు మత్స్య పరిశోధన స్థానం సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ అయినా డాక్టర్ ఎం.శ్యాంప్రసాద్ మరియు శ్రీ బి.రవీందర్, మత్స్య శాస్త్రవేత్త ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో రిషిక్ ఆక్వా ఫార్మ్స్ లో రీ




సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్" (మంగళ గూడెం గ్రామం ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం జిల్లా)ను సందర్శించి వారు ఆర్.ఏ.ఎస్ సాంకేతికతలో అవలంబిస్తున్న వివిధ రకాలైన నూతన యాజమాన్య పద్ధతుల గురించి అక్కడ చీప్ ఆపరేటర్ కం ఆఫీసర్ అయినటువంటి సుదర్శన్ కుమార్ అడిగి, క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా చూసి తెలంగాణ మత్స్య రైతులు వారికి కలిగిన సందేహాలను నివృత్తి చేసుకోవడం జరిగినది.అదేవిధంగా మత్స్య పరిశోధన స్థానం పాలేరు, మత్స్య శాస్త్రవేత్త అయినటువంటి శ్రీ బి. రవీందర్ రీసర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్ లలో స్టాకింగ్ చేసే వివిధ రకాల చేపలను క్షేత్రస్థాయిలో చూపిస్తూ వాటి యొక్క ఐడెంటిఫికేషన్ క్యారెక్టర్ గురించి మత్స్య రైతులకు క్షుణ్ణంగా వివరించారు.

## మిత్రుడికి బాల్య మిత్రుల ఆర్థిక సహాయం..

తుంగతుర్తి జూన్ 28 (జనం సాక్షి)
తమతో చదువుకున్న తోటి బాల్యమిత్రుడు భాష యొక్క తండ్రి షేక్ సయ్యద్ ఇటీవల అనారోగ్యానికి గురై మరణించారు. విషయం తెలుసుకున్న భాష మిత్రులు తండ్రి మరణంతో బాధతో ఉన్న విషయాన్ని తెలుసుకొని వారికి అండగా మేమున్నామంటూ బాల్యమిత్రులు ఆర్థిక సహాయం అందజేసి మిత్రుడి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా మేమున్నామంటూ 10వ తరగతి (శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాల)మిత్రులు, సయ్యద్ గారి పదవ రోజు సందర్భంగా 18500/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. .ఈ కార్యక్రమం లో భాషా మిత్రులు నారాయణదాసు నాగరాజు, పోడేటి సాయికృష్ణ, మున్నా లింగన్న, రోహిత్, మధు, సాయి, భరత్, సుధాకర్, తన్నీరు సాయి, మజ్జిలల్, అశోక్, శాంతన్, భాస్కర్, అనిల్, కిష్ణ, రమేష్, ప్రవీణ్, రహీమ్, బౌరోజు శ్రీకాంత్....



# భవిష్యత్తులో బ్యాంక్ సేవలను సమాన్యులందరికి చెరవేస్తాను..

## -ది పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్



భూదాన్ పోచంపల్లి, జూన్ 28 (జనం సాక్షి):
పోచంపల్లి చేనేత కార్మిక చీరల ఉత్పత్తి దారుల సంఘం ఆద్వర్యంలో శుక్రవారం నాడు నూతనంగా ది పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికలలో ఘనవిజయం సాధించి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఛైర్మెన్ గా ఎన్నుకోబడిన తడక రమేష్, వైస్ చైర్మన్ భారత రాజేంద్ర ప్రసాద్, డైరెక్టర్లుగా ఎన్నిక కాబడ్డ ఏలె హరిశంకర్, సూరేపల్లి రమేష్, కర్నాటి బాలసుబ్రహ్మణ్యం, రాపోలు వేణు, కొండమడుగు ఎల్లస్వామి, మహిళా డైరెక్టర్లు గుండు కావ్య, కర్నాటి భార్గవి లను ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తడక రమేష్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో బ్యాంక్ సేవలను సమాన్యులందరికి చెరవేస్తానని, బ్యాంక్ అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు అంకం మురళి, అధ్యక్షులు రాపోలు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పాలాది యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఏలే పాండు, సహాయ కార్యదర్శి ఆడేపు ఆంజనేయులు, కోశాధికారి కుడికాల బలరాం, గౌరవ సలహాదారులు బోగ రమేష్, 11వ వార్డు కౌన్సిలర్ కుడికాల అఖిల, మాజీ అధ్యక్షులు రుద్ర శ్రీశైలం, మాజీ ఉపాధ్యక్షులు వనం బుచ్చిదాసు, మాజీ ప్రధాన కార్యదర్శి కడవేరు శేఖర్, సంఘ డైరెక్టర్లు చింతకింది దామోదర్, సకినాల నాగయ్య, మేకల రామకృష్ణ, నక్క రామచంద్రం, రేగోటి శ్రీను, కడవేరు రామేశ్వర్, కుడికాల భాస్కర్, అంకం సాయి, బోగ నర్సింహ, పెంట నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతోనే గ్రామాల అభివృద్ధి

## -ఎంపీపీ గూడెపు శ్రీనివాస్



హుజూర్ నగర్, జూన్ 28 8
(జనం సాక్షి): హుజూర్ నగర్ నియోజకవర్గ శాసన సభ్యులు రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంజూరు చేసిన నిధుల ద్వారానే గ్రామాలు అభివృద్ధి పథంలో ఉన్నాయని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, బూరగడ్డ పీ ఎ సి ఎస్ ఛైర్మన్ దొంగరి వేంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో ఎన్ ఆర్ ఈ జీఎస్ నిధుల నుండి మంజూరైన రూ. 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, దొంగరి వేంకటేశ్వర్లుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో అన్ని గ్రామాల్లో సిసి, డ్రైనేజి నిర్మాణ పనులను పూర్తి చేసి అన్ని రంగాలలో గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్, ఎంపీటీసీ మచ్చ. వెంకటేశ్వర్లు, యరగాని నరసింహారావు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మర్రిగూడెం గ్రామ శాఖ మౌలానా, సయ్యద్ ఇబ్రహీం, సయ్యద్ అజ్మతుల్లా, జోగేశ్వారరావు, శ్రీపతి పిచ్చయ, సయ్యద్ గౌస్ రబ్బానీ, గల్లా శ్రీనివాస్, సన్నిధి వెంకట్నార్సయ్య, మక్కా ఆదినారాయణ, మల్లేష్, మీరాస, మొయినుద్దీన్, పాషా, రహ్మతుల్లా, అల్లాబక్షు, నాగరాజు, వీరబాబు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో పార్టీలకతీతంగా భాగస్వాములు కావాలి..

## ఎమ్మెల్యే మందుల సామేలు



తుంగతుర్తి జూన్ 28 (జనం సాక్షి)
గ్రామాల అభివృద్ధిలో రాజకీయాలక తీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములై తమతమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావులు అన్నారు. శు క్రవారం మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామపంచాయతీలో నూతన మహిళా సమైక్య భవనము గ్రంథాలయం భవన, పాఠశాల టాయిలెట్స్ కు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో రాజకీయాల కతీతంగా ప్రజాప్రతినిధులు భాగస్వాము లైనప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. మహిళలకు అవకాశం ఉన్నందున మహిళా సమైక్య భవనాన్ని మండల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం నెరవేర్చేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి రైతుల రుణమాఫీ తమ ప్రభుత్వం చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండె గాని కవితా రాములు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండ గాని సుధాకర్, ఓరుగంటి సత్యనారాయణ , చింతకుంట వెంకన్న, మురళి, పెండం రామ్మూర్తి గుండ గాని మహేందర్ గౌడ్ తొట్ల శ్రీనివాస్ గౌడ్ దాయం ఝాన్సీ రెడ్డి , నల్లు రామచంద్రా రెడ్డి, రుద్ర రామచంద్రు, భాష బోయిన వెంకన్న,,రామ్మూర్తి, మల్లేష్, మల్లేష్ నేత, తాటికొండ సీతయ్య దుర్గయ్య తునికి సాయిలు తదితర నాయకులు పాల్గొన్నారు

# మహిళలకు అన్ని రంగాలలో సమానత్వం కల్పించాలి

## మద్యం డ్రగ్స్ ను నియంత్రించాలి

## విద్యా వైద్యం ఉచితంగా అందించాలి

## -ఐద్వా కేంద్ర కమిటీ సభ్యురాలు టీ.జ్యోతి

సూర్యాపేట ప్రతినిధి(జనం సాక్షి):మహిళలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో సమానత్వం కల్పించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం కేంద్ర కమిటీ సభ్యురాలు టి.జ్యోతి డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎన్ భవన్ లో రెండు రోజులపాటు జరగనున్న ఐద్వా జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.మద్యం, డ్రగ్స్ ను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.గత పదేళ్ల కాలంలో దేశంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు పెరిగాయన్నారు.చట్టాల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు.న్యూయర్ లో కుట్టు మిషన్ లో పనిచేసే శ్రామిక మహిళలు ఎనిమిది గంటల పని దినం కావాలని, పని ప్రదేశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, శ్రమకు తగ్గ వేతనం కావాలని, ఓటు హక్కులను సాధించుకున్నారని అన్నారు.వారి త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు.లింగ సమానత్వ సూచిలో 146 దేశాలకు గాను 127వ స్థానంలో మన దేశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సాధించుకున్న హక్కులు నిర్వీర్యం అవుతున్నాయని,మహిళల హక్కులు పరిరక్షించబడాలంటే నిర్ణయ అధికారంలో భాగస్వామ్యం కావాలని అన్నారు.నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహిళలకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలకు అవసరమైన విద్యా,వైద్యం ఉచితంగా అందించుటకు నిధులు కేటాయించాలని అన్నారు.సమ భావన సంఘాల మహిళలకు అందాల్సిన పావలా వడ్డీ రుణాలు నేటికీ ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు.వారికి ప్రభుత్వమే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని అన్నారు.ఐద్వా జెండాను సీనియర్ నాయకురాలు గోలి భాగ్యమ్మ ఆవిష్కరించారు.ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్ గా మేకనబోయిన సైదమ్మ వ్యవహరించారు.కర్తవ్యాలను మద్దెల జ్యోతి ప్రవేశపెట్టారు.ఈ కార్యక్రమంలో జూలకంటి విజయలక్ష్మి, అండం నారాయణమ్మ, సురభి లక్ష్మి, మునగాల జడ్పిటిసి దేవి రెడ్డి జ్యోతి, సృజన, నెమ్మాది లక్ష్మి, మణెమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రేపు జరగనున్న శతాధిక కవి సమ్మేళన గోడప్రతి ఆవిష్కరణ

## -ఆవిష్కరణ చేసిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ



మునగాల, జూన్ 28(జనంసాక్షి):
డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం పర్యవేక్షణలో శ్రీ సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ సూర్యాపేటలో శ్రీశ్రీ కళావేదిక సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరగనున్న 136వ శతాధిక కవి సమ్మేళన కార్యక్రమానికి మునగాల మండల నర్సింహాపురం గ్రామానికి చెందిన ప్రముఖ కవి, స్వచ్ఛంద సేవకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణను కలిసి ఆ గ్రామ కళ్యాణ మండపం దగ్గర గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆహ్వాన పత్రాన్ని అందజేయడంతో పాటు గోడ పత్రికను శుక్రవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ, చిన్న చూపు చూడబడుతున్న తెలుగును వెలుగులోకి తీసుకురావడమే గాక, మరుగున పడుతున్న గ్రామీణ కవులను, సాహిత్యాన్ని ప్రపంచానికి తిరిగి పరిచయం చేయడమే ప్రధాన ఉద్దేశ్యంగా పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక జిల్లా శాఖ అధ్యక్షులు డా.పోతుగంటి వీరాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల కవితా శ్రీనివాస్, బారి లక్ష్మయ్య, బొమ్మ శీను, అల్లి కనకారావు, అయినాల వాసు, బాలిన నాగేశ్వరరావు, చెరువుపల్లి గోపి, వీరబోయిన వినోద్, ఉమ్మి నాగరాజు, తోకల నాగు, శ్రీను, దాసోజు మణి, బ్రహ్మాచారి, బొమ్మ ఎలమంచయ్య, మీసాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

## ప్రయివేటు పాఠశాలల ఫీజులను నియంత్రణ చేయాలి: ఎర్ర నరేష్

రామన్నపేట, జూన్ 28 (జనంసాక్షి)
ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఎస్ ఎస్ యు మండల నాయకులు స్వేరో సర్కిల్ వాలంటరీ ఎర్ర నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని శోభనాద్రిపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, ప్రయివేటు పాఠశాలలో ఫీజుల నియంత్రణ చేయాలని, దాని కోసం చట్టం తేవాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభం అయినందున విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు ఉండాలని, మధ్యాహ్నం బోజన పథకం సరిగ్గా అమలు చేయాలని, విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, తాగు నీరు, మూత్ర శాలలు, ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఎర్ర బిక్షపతి, ఎర్ర శివ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డిసిసిబిపై మరోసారి కాంగ్రెస్ జెండా ఎగిరింది

**రెండు మూడు రోజులలో చైర్మన్ ఎన్నిక**

**డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి**



నల్గొండటౌన్, జూన్ 28(జనంసాక్షి)
నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ (డిసిసిబి ) ను పార్టీలకతీతంగా రైతు సంక్షేమ ధ్యేయంగా ముందుకు తీసుకుపోతామని డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.నల్గొండ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పై పెట్టిన అవిశ్వాసం తీర్మానంపై బ్యాంకు సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అవిశ్వాసం నెగ్గిన అనంతరం డిసిసిబి డైరెక్టర్లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ నల్లగొండ డిసిసిబిపై మరోసారి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరిందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా రైతు సంక్షేమమే ధ్యేయంగా బ్యాంకును ముందుకు తీసుకుపోతామని అన్నారు. బ్యాంకును దినదిన అభివృద్ధి చేస్తూ రైతులకు అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. గత పాలకులు డిసిసిబికి రాజకీయ రంగు కులిమి ఇష్టానుసారంగా వ్యవహరించారని అన్నారు. తాము రాజకీయాలకు అతీతంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.బ్యాంకు డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగుల సలహాలు సూచనలతో అన్ని విధాలుగా రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు.అవిశ్వాసానికి 19 మంది డైరెక్టర్లకు 15 మంది హాజరయ్యారని పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందుల గురిచేసిన డైరెక్టర్లంతా అవిశ్వాసానికి హాజరయ్యారని తెలిపారు.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తాము అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గించుకున్నామని స్పష్టం చేశారు. అవిశ్వాసానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, మాజీ మంత్రులు కుందూరు జానారెడ్డి, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, డైరెక్టర్లంతా సహకరించారని, ఈ సందర్భంగా వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్లు ఎసిరెడ్డి దయాకర్ రెడ్డి, పాశం సంపత్ రెడ్డి, అంజయ్య, గుడిపాటి సైదులు, వీరస్వామి, కొండా సైదులు, కోడి సుష్మ, కరుణ, అనురాధ, అందేల లింగయ్య యాదవ్, రామచంద్రయ్య, జూలూరు శ్రీనివాస్, జయరాం నాయక్, బంటు శ్రీను,పలువురు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యుఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వచ్చేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే..

**ఆరు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయింది..**

**జిల్లా పరిషత్ చైర్పర్సన్, గుజ్జ దీపిక యుగంధర్ రావు..**



తుంగతుర్తి జూన్ 28 (జనం సాక్షి)
అధికారం ఎవరికి శాశ్వతం కాదని మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేది ఖాయమని జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీటీసీల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు సాధ్యం గాని హామీలతో అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఈ ఆరు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గడిచిన 10 సంవత్సరాల కాలంలో రైతుబంధు రైతు బీమా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ కెసిఆర్ కిట్టు వంటి ఎన్నో అద్భుతమైన పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నెరవేర్చని హామీలు ఇవ్వడంతో ప్రజలు మొగ్గుచూపి ఓటు వేశారు ఓటు వేసి నేడు బాధపడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రాంనగర్ సంవత్సర కాలంలో మళ్ళీ తిరిగి టిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధిలో కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలుపొందే విధంగా కృషి చేయాలని వారు కోరారు. జిల్లా పరంగా నియోజకవర్గ పరంగా ,మండల పరంగా నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. జీవితంలో పదవులు శాశ్వతం కాదని పదవులు లేకున్నా కూడా ప్రజల వెంటనే ఉంటానని అన్నారు. అంతరం చైర్పర్సన్ గుజ్జా దీపిక యుగంధర్ రావు స్థానిక ఎంపీపీ గుండా గాని కవిత రాములు గౌడ్ మండలంలోని ఎంపీటీసీలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య గుండ గాని రాములు గౌడ్ చెరుకు సృజనా పరమేష్ , కవిత, మంగి, తునికి సాయిలు తునికి లక్ష్మమ్మ గోపగాని శ్రీను తడకమళ్ళ రవికుమార్ శ్రీకాంత్

## పోలీస్ స్టేషన్లో తనిఖీ చేసిన ఎస్పీ శరత్చంద్ర పవార్

**బాధితుల ఫిర్యాదుపై సత్వరం స్పందించాలి..**

**ప్రతి ఒక్క ఫిర్యాదుదారుల పట్ల**

**బాధ్యతయుతంగా వ్యవహరించాలి**

**శరత్చంద్ర పవార్నల్గొండ ఎస్పీ**

దేవరకొండ జనం సాక్షి జూన్28
పోలీస్ స్టేషన్ లకు వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించి, సమస్య తక్షణ పరిష్కారానికి కృషి చేయాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ పోలీసులకు సూచించారు. శుక్రవారం పోలీస్ స్టేషను ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్లోని రికార్డులను, రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారక్, టెక్నికల్రూం, పరిసరా లను పరిశీలించి పోలీసు సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన సూచనలు చేశారు. బాధితుల ఫిర్యాదుపై సత్వరం స్పందించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ లోని పరిశుభ్రతను, రికార్డులను భద్రపరిచే విధానాన్ని, స్టేషన్ రిసెప్షన్ లో ఫిర్యాదుదారుల పట్ల వ్యవహరించే విధానాన్ని రిసెప్షన్నిస్టు అడిగి తెలుసుకున్నరు.దర్యాప్తు చేస్తున్న వివరాలు ఎప్పటికప్పుడు బాధితులకు వివరించాలని, ఎల్లవేళలా ఒకే విధమైన సేవలు ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విధుల్లో సమయపాలన పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి గంటా గిరిబాబు, సీఐ నరసింహులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ చామలను కలిసిన కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బి గ్రేడ్ జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్..



తుంగతుర్తి జూన్ 28
(జనం సాక్షి)
భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామలా కిరణ్ కుమార్ రెడ్డి మొట్టమొదటి పార్లమెంట్ సమావేశాలకి హాజరైన సందర్భం మేరకు శుక్రవారం ఢిల్లీలో ని మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బి గ్రేడ్ జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎంపీ మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం సమస్యల కోసం పార్లమెంటులో తన వాణి నీ వినిపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చేడే మహేందర్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు కోరి కొప్పుల నరేష్ మద్దిరాల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పులిగిల్ల లింగన్న భువనగిరి పార్లమెంటు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 1969 ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):1969 ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రహరి రామరాజు అన్నారు.శుక్రవారం తెలంగాణ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డిని హైదరాబాదులోని ప్రజాభవన్ లో కలిసినట్లు తెలిపారు.ఉద్యమకారుల సమస్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు.తెలంగాణ కొరకు ఉద్యమం చేసిన 1969 ఉద్యమకారులను గుర్తించి గౌరవప్రదమైన పెన్షన్ సౌకర్యం ఉచిత వైద్య సౌకర్యం రవాణా సౌకర్యంతో పాటు ఉద్యమకారులను గుర్తించడం కోసం ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు.1969 ఉద్యమంలో చాలామంది ఉద్యమకారులు జైళ్ల పాలైన వారి వద్ద ఎఫ్ఐఆర్ కాపీలు లేనందున ప్రత్యామ్నాయ మార్గం ద్వారా వారిని గుర్తించి డిమాండ్లను పరిష్కరించాలన్నారు. డిమాండ్లను సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వనం చంద్రమౌళి, కె.సీతారాం రెడ్డి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మి నారాయణ, కోశాధికారి నరేంద్రుని విద్యాసాగర్, సభ్యులు కొత్తూరు వెంకటేశ్వర్లు, ముత్తినేని వెంకటేశ్వర్లు, చిత్రం భద్రమ్మ, బంధు రుద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ స్టార్ కృష్ణ,మహేష్ బాబు ఫాన్స్ మండల అధ్యక్షుడుగా శ్రీకాంత్

నల్గొండ, జూన్ 28(జనంసాక్షి)
సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు ఫాన్స్ అసోసియేషన్ కట్టంగూర్ మండలం అధ్యక్షుడుగా మల్లెబోయిన శ్రీకాంత్ ముదిరాజ్ ఎన్నికయారు.ఈ సందర్భంగా సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు ఫాన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గండూరి నర్సిహ్మా ముదిరాజ్ చేతుల మీదగా ఆర్డర్ కాపీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఎల్లవేళలా అందరికి అందుబాటులో ఉంటూ తనవంతు సహాయ కారాలు అందిస్తాను అన్నారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన అందరకు కృతజ్ఞతలు తెలియచేశారు.

